అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
సోమవారం 20 ఫిబ్రవరి 2023

## విగ్రహ ఏర్పాటుకు విరాళం



కాంగ్రెస్ నాయకుడిని సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండల కేంద్రంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మి కాంతారావు రూ.1,01,000 విరాళంగా అందజేసినట్టు విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యులు తెలిపారు. మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బండి వార్ విజయ్ ఆయనకు ప్రత్యేకంగా సన్మానించారు. చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కోసం భారీగా విరాళం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మీకాంత్ రావుకు కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గడికోటలో కూచిపూడి నృత్య ప్రదర్శన

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలోని గడికోటలో మహా శివరాత్రి సందర్భంగా కోట వారసులు కామినేని అనిల్ శోభన ఆధ్వర్యంలో కూచిపూడి, నృత్య ప్రదర్శనను ఆదివారం ప్రారంభించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడి కోట వారసులు కామినేని అనిల్ శోభన వారు వారసత్వ పురాతన కట్టడాల పరిరక్షణకు పాటుపడుతున్నారని, మహా శివరాత్రి సందర్భంగా ఆలయంలో మహాదేవునికి పలు ప్రతేక పూజలు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శారదా, జడ్పీటీసీ తిర్మల్ గౌడ్, సర్పంచ్ అంజలి, నాయకులు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# పంటలు ఎండుడే..

- ఇది వరకే ఇష్టానుసార సమయాల్లో కరెంట్ సరఫరాతో రైతులకు తిప్పలు
- తాజాగా బోర్ల వద్ద ఆటోమెటిక్ స్టార్టర్‌ల తొలగింపు
- పొదుపు చర్యల పేరిట విద్యుత్ శాఖ దూకుడు
- 24 గంటల కరెంట్ ఇస్తే ఆటో స్టార్టర్‌ల అవసరమెందుకు..? : రైతుల ప్రశ్న
- కరెంట్ ఇచ్చే నిర్దిష్ట వేళలు చెప్పాలని డిమాండ్

నవతెలంగాణ-లింగంపేట్

విద్యుత్‌శాఖ తీసుకుంటున్న పలు నిర్ణయాలు వివాదాస్పదమవుతూనే ఉన్నాయి. ఇటీవల వరకు ఏసీడీ చార్జీల పేరుతో వేలాది రూపాయలు బిల్లులు వేసిన విద్యుత్‌శాఖ.. తాజాగా కరెంట్ వినియోగం, నీటిని ఆదా చేయడం పేరుతో వ్యవసాయ బోరుబావుల వద్ద మీటర్‌లకు రైతులు అమర్చుకున్న ఆటో స్టార్టర్‌లను తొలగిస్తోంది. దీంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 24 గంటల పాటు కరెంట్ సరఫరా చేస్తే ఆటో స్టార్టర్‌లను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉండదని, 24 గంటల కరెంట్‌ను క్రమంగా ఐదారు గంటలకు కుదించారని, అది కూడా ఇష్టారీతి సమయాల్లో ఇస్తుండటంతో కరెంట్ ఎప్పుడు వస్తదో తెలియని దుస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఆటో స్టార్టర్‌లు తొలగిస్తే రైతులు రాత్రింబవళ్ల పొలం కాడనే జాగారం చేయాల్సిన పరిస్థితి తలెత్తే అవకాశం ఉందని వాపోతున్నారు. రైతుల సంక్షేమం మాటునే రైతులను క్షోభ పెట్టేలా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కామారెడ్డి జిల్లాలో ఒక 1,37,650 వ్యవసాయ విద్యుత్ కలెక్షన్లు ఉన్నాయి. యాసంగిలో రైతులు అధిక శాతం బోరు బావులపై ఆధారపడి వరి పంటల అధికంగా సాగు చేశారు. కేవలం బోరుబావులు, చెరువు ఆయకట్టు ఆధారంగా జిల్లా వ్యాప్తంగా 2.61 లక్షల ఎకరాల్లో వరి పంటను సాగు చేస్తున్నారు. 24 గంటల బదులు కొన్నిచోట్ల ఐదారుగంటలు, మరికొన్ని ప్రాంతాల్లో తొమ్మిది గంటలు మాత్రమే త్రీ ఫేజ్ కరెంట్ సరఫరా అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ కరెంట్ సైతం ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని దుస్థితి నెలకొంది. దీంతో చాలా మంది రైతుల ఆటో స్టార్టర్‌లపై ఆధారపడక తప్పని పరిస్థితి నెలకొంది. వాటిని ఏర్పాటు చేయడంతో ఎప్పుడు కరెంట్ వచ్చినా ఆటోమెటిక్‌గా బోర్ స్టార్ట్ అవుతుందని రైతులు పేర్కొంటున్నారు.



పొలం వద్ద బోర్‌మీటర్‌కు ఏర్పాటు చేసుకున్న ఆటోస్టార్టర్‌లను తొలగిస్తున్న అధికారులు

**పొదుపు చర్యల పేరిట ఆటోస్టార్టర్‌ల తొలగింపు**

విద్యుత్ పొదుపు, భూగర్భ జలాలను కాపాడటం పేరిట విద్యుత్‌శాఖ రైతుల బోరుబావుల వద్ద ఆటో స్టార్టర్‌లు తొలగించే ప్రక్రియ చేపట్టింది. ఎండలు పెరుగుతుండటంతో సాగునీరు కష్టాలు రాకుండా విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఎదుర్కోకుండా ఆటోమేటిక్ సాటర్లు తొలగిస్తే రైతులకు మేలు జరుగుతుందని చెబుతుండటం గమనార్హం. ప్రస్తుతం విద్యుత్ డిమాండ్ పెరగడంతో మరోవైపు నీరు నిల్వలు తగ్గిపోవడంతో వాటిని తొలగించాలని రాష్ట్ర విద్యుత్ విభాగం అధికారులు ఉత్తర్వులు జారీ చేయడంతో ఆటోమేటిక్ స్టార్టల తొలగింపు ఇప్పటికే కొన్ని గ్రామాల్లో కొనసాగుతుంది. దీంతో రైతుల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్నాయి. మరికొంత మంది రైతులు అధికారులతో వాగ్వాదానికి దిగుతున్నారు.

**ముందు కరెంట్ సరఫరా వేళలు చెప్పాలని డిమాండ్**

గత మూడు రోజులుగా అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో తొలగింపు ప్రక్రియను చేపడుతున్నారు. దీంతో రైతులు అడ్డుకుంటున్నారు. సాగుకు సరఫరా చేసే త్రీఫేస్ విద్యుత్ సరఫరా వేళలు రోజుకో రకంగా ఉండడంతో ఇబ్బందులు ఎదురవుతాయని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. సమయపాలన లేకపోతే పంటలు ఎండిపోయే పరిస్థితి వాపోతున్నారు. తమకు విద్యుత్ సరఫరా వేళలు ముందే ప్రకటించి తర్వాత తొలగించాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు. రోజుకో మాదిరిగా కరెంట్ సరఫరా చేస్తుండటంతో విద్యుత్ ఎప్పుడు వస్తుందో.. పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని, రోజుకో మాదిరి కాకుండా నిర్దిష్ట సమయం కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. అప్పుడే ఆటో స్టార్టర్‌లను తొలగిస్తామని స్పష్టంచేస్తున్నారు. అలా కాకుండా తొలగించేందుకు గ్రామాల్లోకి అధికారులు వస్తే అడ్డుకుంటామని, పెద్దఎత్తున ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే లింగంపేట్ మండలం పోల్కంపేట్, పోతాయిపల్లి, మంభోజిపేట్, శెట్టిపల్లి సంగారెడ్డి, మోతే తదితర గ్రామాల్లో ఆటో స్టార్టర్‌ల తొలగింపు ప్రక్రియ చేపడుతున్నారు. అధికారులు లిఖిత పూర్వకంగా విద్యుత్ సమయ వేళలు ప్రకటిస్తేనే వాటిని తొలగించేందుకు అంగీకరిస్తామని రైతులు స్పష్టంచేస్తున్నారు.

**పొలం కాడనే పండుకోవాలి**

ఫుల్ సింగ్. అయ్యపల్లి తండా



ఆటోమేటిక్ స్టార్టర్లు తీసేస్తే పొలం కాడనే పడుకోవాలి. గతంలో లాగానే ఇప్పుడు కూడా కరెంట్ ఎప్పుడు వస్తుందో.. పోతుందో తెలుస్తలేదు. స్టార్టర్‌లను తీసేస్తే మా పొలం ఎండి పోతది. మూడు ఎకరాలలో పొలం వేసిన. వాటిని తీసేయొద్దు. తీసేస్తే ఊరుకునే ప్రసక్తి లేదు.

**నిర్ణీత సమయం ప్రకటించాలి**

శ్రీనివాస్. పర్మళ్ల



ఇప్పటికే కరెంట్ సరఫరా సక్రమంగా జరగడం లేదు. దీంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఉంది. బోర్ బావి వద్ద నాలుగు ఎకరాల్లో వరి వేసిన. సక్రమంగా విద్యుత్ సరఫరా జరిగితేనే పంటలు పండుతాయి. ఆటోమేటిక్ స్టార్టర్‌లు తీసే ముందు.. కరెంట్ సరఫరా చేసే సమయ వేళలు ప్రకటిస్తే అందరమూ అంగీకరిస్తాం.



సాలూర మండల కేంద్రంలో తలపడుతున్న మల్లయోధులు.. తిలకిస్తున్న ప్రజలు

# కుస్తీమే సవాల్..

- శివరాత్రి వేడుకల్లో భాగంగా పలుచోట్ల కుస్తీ పోటీలు
- ఇతర ప్రాంతాల నుంచి తరలివచ్చి తలపడ్డ మల్లయోధులు

నవతెలంగాణ-బోధన్/ఎడపల్లి/లింగంపేట్

మహా శివరాత్రి పండగను పురస్కరించుకుని ఆదివారం సాలూర మండల కేంద్రంలో నిర్వహించిన కుస్తీ పోటీలు ఆకట్టుకున్నాయి. సమీప ప్రాంతాల నుంచే కాకుండా మహారాష్ట్ర నుంచి తరలివచ్చిన మల్లయోధులు ఈ కుస్తీ పోటీల్లో తలపడ్డారు.చివరి కుస్తి విజేతలకు వెయ్యిరూపాయల నగదు బహుమతి అందించారు. అనంతరం జాతర కొనసాగింది. కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెంకటిపటేల్, బుద్దె రాజేశ్వర్, సురేష్, శంకర్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.



ఎడపల్లి మండలం తానాకలాన్‌లో తలపడుతున్న మల్ల యోధులు

**ఎడపల్లి** : మండలం తానాకాలన్ గ్రామంలో గల శివాలయం వల్ల మహాశివరాత్రి పర్వదినం పండగ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కుస్తీ పోటీలను నిర్వహించారు. కుస్తీ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నగదును పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పాల్దె భాస్కర్ రెడ్డి ఎంపీటీసీ బిల్లా సుమలత అనిల్ రెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు గంగాధర్, రాజారెడ్డి, ఆకుల సురేష్, విట్టల్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఎడపల్లి ఎస్సై పాండేరావు పోలీస్ భద్రత ఏర్పాటు చేసి పర్యవేక్షించారు

**లింగంపల్లిలో కిస్తీ పోటీలు**

**లింగంపేట్** : మండలంలోని లింగంపల్లి గ్రామ సమీపంలో మల్లారం హనుమాన్ ఆలయం వద్ద ఆదివారం కుస్తీ పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులు పంపిణీ చేసినట్టు లింగంపల్లి సర్పంచ్ బండి రాజయ్య తెలిపారు. అన్నదానం అనంతరం మధ్యాహ్నం రెండు గంటల నుండి కుస్తీ పోటీలు రసవత్తరంగా కొనసాగాయి. టెంకాయ కుస్తీ నుండి మొదలుకొని వెండి కడియాల వరకు కుస్తీ పోటీలు నిర్వహించారు. కుస్తీ పోటీల్లో వివిధ ప్రాంతాలనుండి మల్ల యోధులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. విజేతలకు నగదుతో పాటు వెండి కడియాలు అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ సహకారంతో మరింత అభివృద్ధి చేస్తాం



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-భిక్కనూర్

ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సహకారంతో మండలంలోని అన్ని గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తామని ఎంపీపీ గాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని లక్ష్మీ దేవునిపల్లి, కాచాపూర్ గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బైండ్ల సులోచన సుదర్శన్, సుమలత, మార్కెట్ కమిటీ చైర్మన్ భగవంతు రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ నరసింహారెడ్డి,డిసిసిబి డైరెక్టర్ లింగాల కృష్ణ గౌడ్, ఉప సర్పంచ్ లు సాయ గౌడ్, పరమేశ్వర్ రెడ్డి, అంతంపల్లి సొసైటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, పాలకేంద్ర అధ్యక్షుడు లోహిత్ రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హెల్త్ సెంటర్ పనులు పరిశీలన



పనులు పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు లింగారెడ్డి పేట గ్రామంలో 20 లక్షలతో నిర్మిస్తున్న హెల్త్ సబ్ సెంటర్ పనులను ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఆదివారం పరిశీలించారు. త్వరలోనే స్థానిక ఎమ్మెల్యే జాజాల సురేందర్ ప్రారంభం చేస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని బస్తీ దవఖానాలతో పాటు హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేస్తుందని త్వరలోనే వైద్యులను, సిబ్బందిని నియమించనున్నట్టు తెలిపారు. చైర్మన్ వెంట మున్సిపల్ కౌన్సిలర్‌లు రాము, కళ్యాణి, సర్పంచ్ అరవింద్ గౌడ్, పార్టీ నాయకులు శ్రవణ్ కుమార్ రాజు, అరవింద్ గౌడ్, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# సమసమాజ స్థాపనే శివాజీకి నివాళి

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్

చత్రపతి శివాజీ జయంతిని భారతీయ విద్యార్థి మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించి విగ్రహానికి పూలమాలవేయడంజరిగింది. భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జీవియం విఠల్, బాంసెఫ్ రాష్ట్ర కోఆర్డినేటర్ దుబాసి నరేందర్ , జిల్లా అధ్యక్షులు సాయి గౌతమ్ అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు మల్లన్న మాట్లాడుతూ ఈ దేశంలో మనువాదాన్ని మంటలు కలిపి సమసమాజ స్థాపన కోసం కులం మతం లేని వ్యవస్థ నిర్మించాలని కలలు గన్న యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. శివాజీ అంటరానివాడని ఆనాటి బ్రాహ్మణ సమాజం అతనికి రాజుగా చేసే అర్హత లేదని పట్టాభిషేకాన్ని అడ్డుకున్నారని, అయినా తన ప్రజల కోసం ఎందరినో ఎదిరించి ప్రజల పరిపాలికుడిగా విజయం సాధించారని అన్నారు. నేడు మతం పేరుతో శివాజీని ఒక మతానికి పరిమితం చేయడం సిగ్గుచేటని, తన రాజ్యంలో అన్ని మతాలకు సమాన అవకాశాలు కల్పించారని అన్నారు. 'శివాజీ హయాంలో అసమానతలు లేని సమాజాన్ని నిర్మించాలని కలలుగన్నాడు. శివాజీ పూర్తిగా వాస్తవ చరిత్ర పాఠ్యపుస్తకాలలో పెట్టాలని శివాజీ ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పెరుమల బుల్లెట్ , భారత్ ముక్తి మూర్చ జిల్లా అధ్యక్షులు సుధాకర్ , భారతీయ విద్యార్థి మోర్చా నాయకులు మనోజ్ ,రాము, యోగేష్ ,సాయి, ప్రవీణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు




నివాళి అర్పిస్తున్న వివిధ సంఘాల నాయకులు, యువకులు

## వ్యక్తి మృతికి కారణమైన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

**మాజీ మంత్రి షబీర్ అలీ**

నవతెలంగాణ-కామారెడ్డిటౌన్



మెదక్‌లో మహ్మద్ ఖదీర్‌ను చితకబాది అతడి మృతికి కారణమైన పోలీసులపై హత్యా కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆయన మృతిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసి విచారణ చేపట్టాలని కోరారు. పోలీస్ కస్టడీ మరణాన్ని కప్పిపుచ్చేందుకు తెలంగాణ పోలీసులు ప్రయత్నించడాన్ని షబ్బీర్ అలీ తీవ్రంగా ఖండించారు. ఈ విషయంలో హెూంమంత్రి మహమూద్ అలీ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఇదేనా కేసీఆర్ ప్రభుత్వ 'ఫ్రెండ్లీ పోలీసింగ్'కు ఉదాహరణ?" పోలీసుల చిత్రహింసల కారణంగా ఖదీర్ ఖాన్ మృతి చెందడం తెలంగాణ పోలీసుల పనితీరుపై అనేక అనుమానాలకు తావిస్తుందని పేర్కొన్నారు. ఈ ఘటనపై సిట్‌ను ఏర్పాటు చేసి విచారణ జరిపించాలని, నిందితులందరినీ హత్యానేరంతో పాటు సంబంధిత సెక్షన్‌ల కింద అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

# ఆలయాల్లో అన్నదానం

- ముగిసిన శివరాత్రి ఉత్సవాలు

నవతెలంగాణ-రామారెడ్డి

శివరాత్రి పురస్కరించుకొని ఆదివారం శివాలయాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రామారెడ్డి మండలంలోని పోసానిపేట శివాలయంలో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. శివరాత్రి పర్వదినం మరుసటి రోజు భక్తుల, సందర్శకుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. గ్రామ సర్పంచ్ గిరెడ్డి మహేందర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బండి పోచయ్య, పాలకవర్గ సభ్యులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**తాడ్వాయి** : తాడ్వాయి మండలంలోని కృష్ణాజివాడి గ్రామంలో గల శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణ మహెూత్సవానికి చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తాడ్వాయి ఎస్ఐ ఆంజనేయులు కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు శాలువతో సన్మానించి ప్రసాదాన్ని అందించారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి సుమారు 2000 మంది హాజరైన తెలిపారు.





తాడ్వాయిలోని కృష్ణాజివాడిలో నిర్వహించిన కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎస్ఐ.. అన్నదానం

**పలు శైవ క్షేత్రాలలో అన్నదానం**

**పిట్లం** : మండల కేంద్రంలోని రాజరాజేశ్వర ఆలయంతో పాటు తిమ్మా నగర్ గ్రామంలో వెలిసిన బసవేశ్వర ఆలయము , ఆయా గ్రామాల శివాలయాలలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారము శివరాత్రి రెండవ రోజు పురస్కరించుకొని ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తాదుల నిమిత్తం ఆలయాలలో తీర్థ ప్రసాదాలతో పాటు పండ్లు, అన్నదానం, కార్యక్రమం నిర్వహించారు.

**భిక్కనూర్** : మండలంలోని వీరేశ్వర ఆలయ ఆవరణలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బైండ్ల సులోచన సుదర్శన్, డిసిసిబి డైరెక్టర్ లింగాల కృష్ణ గౌడ్, మండల కో ఆప్షన్ నెంబర్ ఎస్కే సుల్తానా, గ్రామ ఉపసర్పంచ్ సిద్దా గౌడ్, నాయకులు జీవన్ రెడ్డి, బాలకిషన్, మురళి, పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.



పిట్లంలోని రాజరాజేశ్వర ఆలయంలో..

## ప్రశాంతంగా ముగిసిన మద్దికుంట ఆలయ ఉత్సవాలు

నవతెలంగాణ-రామారెడ్డి



ఉత్సవాల్లో చివరి రోజు అగ్నిగుండం

శివరాత్రి మహా దినాన్ని పురస్కరించుకొని మండలంలోని మద్దికుంట శ్రీ స్వయంభు బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మూడు రోజుల నుండి జరుగుతున్న ఉత్సవాలు ఆదివారంతో ప్రశాంతంగా ముగిశాయి. ఆదివారం అగ్గి గుండములు నిర్వహించారు. ఉత్సవాలలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. ఆర్టీసీ అధికారులు కామారెడ్డి నుండి భక్తుల సౌకర్యం కోసం ప్రత్యేక బస్సులను నడిపారు. ఉత్సవాలను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతిఒక్కరికీ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ధన్యవాదాలు తెలిపారు.

## ప్రాక్టికల్ పరీక్షల్లో 230 మంది గైర్హాజర్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల మొదటి స్పెల్ లో నాల్గవ రోజు ఆదివారం ఉదయం 118 మంది జనరల్ విద్యార్థులు, ఒకేషనల్ 112 మంది విద్యార్థులు గైరహాజర్ అయ్యారని జిల్లా ఇంటర్ విద్య అధికారి రఘురాజ్ తెలిపారు. జనరల్ విద్యార్థులు ఉదయం 1,713 మందికి గాను 1,643మంది హాజరయ్యారు. ఒకేషనల్ 544 మంది విద్యార్థులకు గాను 486 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం జనరల్ 1,329 మంది విద్యార్థులకు గాను 1,281 మంది హాజరయ్యారు. ఒకేషనల్ 315 మంది విద్యార్థులకు 261 మంది హాజరయ్యారు. జిల్లా ఇంటర్ విద్యాధికారి ఐదు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించారు. పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు రవికుమార్, చిన్నయ్య, కనకమహాలక్ష్మి , హై పవర్ కమిటీ రాజీయుదిన్ లు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించారు


నవతెలంగాణ

నిజామాబాద్

2

సోమవారం 20 ఫిబ్రవరి 2023


## ఆన్‌లైన్ ద్వారా పోస్టల్ ఖాతా ఓపెన్ చేయవచ్చు

నవతెలంగాణ-సిరికొండ

ఇప్పటి వరకు వివిధ రకాల స్కీంల ద్వారా ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్న తపాల శాఖ ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు నడుముబిగించిందని నిజామాబాద్ సౌత్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు పోస్టాఫీస్ వరకు రాకుండానే ఇంటివద్ద ఆన్‌లైన్ ద్వారా పోస్టల్ ఖాతా తెరుచుకునే వెసులుబాటు కల్పించిందని తెలిపారు. ఖాతా తెరుచుకునేవారు పోస్ట్ ఇన్ఫో అనే అప్లికేషన్ డౌన్ లోడ్ చేసుకుని, దాని ద్వారా వారి చిరునామా, ఇతర వివరాలు నమోదు చేసుకొని, సర్వీస్ రిక్వెస్ట్ రిజిస్టర్ చేసుకోవాలని పేర్కొన్నారు. సర్వీస్ రిక్వెస్ట్ వచ్చిన వెంటనే పోస్టల్ సిబ్బంది ఇంటికి వివరాలు సేకరిస్తారన్నారు. మరింత సమాచారం కొరకు టోల్ ఫ్రీ 18002666868 నెంబర్ కు సంప్రదించాలని కోరారు.

# డిమాండ్ ఉన్నా.. ధర సున్నా

నవతెలంగాణ-ఆర్మూర్

**ఉమ్మడి జిల్లాలోని ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల్లోని కమ్మర్‌పల్లి, వేల్పూర్, మోర్తాడ్, భీమ్‌గల్, మెండోరా, ముప్కాల్, నందిపేట్, ఆలూర్ మండలాల్లో ఎర్ర జొన్న పంట పండించడంలో రైతులు ముందంజలో ఉన్నారు. పసుపు పంట సాగులో లాభాలు రాక నిరుత్సాహంలో ఉన్న రైతులకు, ఎర్ర జొన్న పంటలోను ముందస్తు ఒప్పంద ధర అమలు కాక తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఎర్రజొన్నపంటను కొనుగోలు చేస్తామని ఎన్నికల సమయంలో హామీనిచ్చిన కేసీఆర్ ఎర్రజొన్న రైతులను పట్టించుకున్న దాఖలాలు లేవు. సీజన్ అంతా ఒకే ధర ఉండేలా చూడాలని రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.**

- సిండికేట్‌గా మారి ఎర్రజొన్న ధర తగ్గిస్తున్న వ్యాపారులు
- అగ్రిమెంట్ ఉన్నా.. ప్రతేడూ నష్టాలపాలే
- కేసీఆర్ ఎన్నికల హామీగానే ఎర్రజొన్నల కొనుగోలు



### బైబ్యాక్ ఒప్పందం ఉన్నా ధర తగ్గింపు

బైబ్యాక్ ఒప్పందంలో ధర్న నాలుగువేల వరకు ఇస్తామని చెప్పారు. కానీ ధరలేదనే సాకుతో క్వింటాలుకు వెయ్యిరూపాయల వరకు ధర తగ్గిస్తున్నారు. దీంతో రైతులు నష్టపోవాల్సి వస్తోంది. జిల్లాలోని గత సంవత్సరం 60 వేల ఎకరాల్లో పంట సాగుకాగా ఈసారి 40వేల ఎకరాల్లో పంటను వేశారు. సాగుకు ఎకరానికి 25 వేల వరకు ఖర్చు అవుతుంది. 15 నుంచి 18 క్వింటాళ్ల వరకు ఎకరానికి దిగుబడి వస్తుంది. అకాల వర్షాలతో సాగు తగ్గిన పంటపై జాగ్రత్తలు పాటించడంతో ఆశించిన దిగుబడి వచ్చింది. కూలీల రేట్లు, డీజిల్ ధరలు పెరగడంతో సాగుబారం రెట్టింపు అవుతుంది. ఇటీవల ఆలూరు మండల కేంద్రంలో సీడ్ కంపెనీ యజమానులు సిండికేట్‌గా మారి 3వేలు, 3,200లకు కొనుగోలు చేస్తామని చెప్పడంతో రైతులకు సీడ్ కంపెనీ యజమానులకు మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది.

గత సంవత్సరంతో పోలిస్తే ఈసారి సాగు తగ్గడంతో నార్త్ లోను ఎర్రజొన్న సీడుకు డిమాండ్ పెరిగింది. వ్యాపారులు మాత్రం బై బ్యాక్ ఒప్పందం పాటించడం లేదు. దీంతో రైతులు నిలువునా మునుగుతున్నారు. మార్కెట్లో వ్యాపారుల సిండికేట్‌పై చర్యలు తీసుకోవాలని రైతులు ప్రతి సారి డిమాండ్ చేస్తున్న ఆచరణలో అమలు కావడం లేదు.

### పశువులకు దాణగా ఎగుమతి...

డివిజన్‌లో పండించే ఎర్ర జొన్నలకు నార్త్ ఇండియాలో మంచి డిమాండ్ ఉంటుంది. రాజస్థాన్, హర్యానా, పంజాబ్ తదితర రాష్ట్రాలకు ఎగుమతి అవుతుంది. అక్కడ పశువులకు దానాగా వాడుతారు.

### దళారులే బాగుపడుతున్నారు..



ప్రభుత్వం వ్యాపారుల మాయాజాలంపై చర్యలు తీసుకోవాలి. సీజన్ అంతా ఒకే ధరను ప్రభుత్వం నిర్ణయించాలి. ముందుగా ఒక ధర చివరి రోజుల్లో మరో ధర ఉండడంతో తీవ్రంగా నష్టపోతున్నారు.

దేవారం-రైతు ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు, ఆర్మూర్

### 2008లో ఉద్యమ బాట..

2008 సంవత్సరం గిట్టుబాటు ధర కోసం ఎర్రజొన్న రైతులు చేపట్టిన ఉద్యమం పట్టణంలో తీవ్ర సంచలనం రేపింది. నిజామాబాద్ గ్రామీణ, బాల్కొండ, ఆర్మూర్ నియోజకవర్గాలకు చెందిన దాదాపు 25 వేల మంది రైతుల నుండి విత్తనాలు కొనుగోలు చేసిన వ్యాపారి మధ్యలో చేతులెత్తేయడంతో ఉద్యమ బాటపట్టారు. ఈ నేపథ్యంలో రైతులు పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించి వ్యాపారుల ఇళ్లపై దాడులకు పాల్పడ్డారు. అడ్డువచ్చిన పోలీసులపై తిరగబడ్డారు. ఈ సందర్భంగా పోలీసులు కాల్పులు జరపగా కొంతమంది రైతులకు తూటాలు తగిలి గాయపడ్డారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపగా బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగా స్థానిక ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి రైతులకు రావాలసిన 9.80 కోట్ల బకాయిలను 2014 ఆగస్టు 11న విడుదల చేయించారు. దీంతో మూడు నియోజకవర్గాలకు చెందిన దాదాపు 25 వేల రైతులకు ప్రయోజనం కలిగింది.

### ప్రభుత్వం, అధికారులు స్పందించాలి..

2018 ఎన్నికల్లో మోర్తాడ్‌కు వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఎర్ర జొన్నలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని హామీనిచ్చిచ్చారు. నాలుగేళ్లయినా ప్రభుత్వం కొనుగోలుకు ముందుకు రాలేదు. ఇటు అధికారులు ముందస్తు ఒప్పందాలను వ్యాపారులు ఉల్లంఘించవద్దని రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామని చెబుతున్న ఆచరణలో అమలు కావడం లేదు.

## పీఎస్‌కు టీవీ అందజేత



ఎస్ఐకి టీవీని అందజేస్తున్న దాత, నాయకులు

నవతెలంగాణ-ఎడపల్లి

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలకు అనుసంధానంగా మండలకేంద్రానికి చెందిన కందగట్ల రామచందర్( అన్నా సెట్) టీవీని ఎస్సై పాండేరావుకు పోలీస్ స్టేషన్‌లో అందజేశారు. మండల కేంద్రంలో బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారి గుండా సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం హర్షనీయమని నాయకులు అన్నారు. దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల్లో తప్పించుకున్న వారి ముఖ చిత్రాలను సీసీ కెమెరాలో నమోదు అవుతాయని ఎస్సై పాండేరావు తెలిపారు. సీసీ ఫుటేజీ అవసరం ఉన్నందున ఎడపల్లి గ్రామ యువకులు, పెద్దలు ముందుకు వచ్చి టీవీని అందజేయడం పట్ల అభినందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, నాయకులు మల్లెపూల శ్రీనివాస్, శ్రీధర్ గౌడ్, మనిషా రెడ్డి, నాయుడు స్రవంతి పోతన్న, గ్రామ యువకులు తదితరులు ఉన్నారు.

## గంగా హాస్పిటల్లో అరుదైన శస్త్ర చికిత్స

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని గంగా నర్సింగ్ హెూమ్ ఎముకల వైద్యులు డాక్టర్ అమృత్ రామ్ రెడ్డి అరుదైన ఆపరేషన్ చేసి పలువురి ప్రశంసలు అందుకున్నారు. పట్టణానికి చెందిన 56 సంవత్సరాల వయసు గల కిషన్ కు కుడి భుజం ఎముక అనేకసార్లు జరిగిపోవడంతో మళ్లీ ఆ ఎముక జరిగిపోకుండా లాటర్ జెడ్ ప్రొసీడ్యూరు అనే అరుదైన ఆపరేషన్ చేశారు. ఈ ఆపరేషన్ పట్టణంలో తొలిసారి విజయవంతం చేయడం పట్ల డాక్టర్ అమృత్ రామిరెడ్డిని పట్టణానికి చెందిన పలువురు వైద్యులు, విద్యావేత్తలు అభినందించారు.

## నిలిచిన పలు టీవీ ఛానల్స్ ప్రసారాలు

నవతెలంగాణ-ముప్కాల్

మూడు రోజుల నుంచి సెటప్ బాక్స్ ఉన్నవారికి మా ఛానల్, జీ తెలుగు, స్పోర్ట్స్ ఛానల్స్ రాక టీవీ ప్రేక్షకులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అందులో ముఖ్యంగా మహిళలు టీవీ, జీ తెలుగు ఛానల్స్‌లో చూడాల్సిన సీరియల్స్ రాకపోవడంతో చాలా నిరాశలో ఉన్నారు. మా, జీ తెలుగు, స్పోర్ట్స్ తదితర ఛానల్స్ ధరలు పెంచడంద్వారా తెలుగు, స్పోర్ట్స్ ఛానల్స్ ప్రసారాలు నిలిపివేసినట్టు సెటప్ బాక్స్ యజమానులు చెబుతున్నారు. టెలివిజన్ ప్రేమికులు తమకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సోమవారం నుంచి యధావిధిగా తెలుగు, స్పోర్ట్స్ ఛానల్స్ తిరిగి ప్రారంభమౌతాయని సెటప్ బాక్స్ యజమానులు చెబుతున్నారు. ఏదిఏమైనా తెలుగు సీరియళ్ల రాకపోవడంతో మహిళమణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా ధరల నియంత్రణ పక్కన బెట్టి ఆపేసిన తెలుగు ఛానల్స్ లను పునరుద్ధరించాలని కోరుతున్నారు.

## శనగ కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొనుగోలును ప్రారంభించిన భాస్కర్‌రెడ్డి

నవతెలంగాణ-కోటగిరి

పోతంగల్ మండలంలోని హెగ్డోలి గ్రామంలో ఆదివారం డీసీసీబీ చైర్మన్ భాస్కర్ రెడ్డి శనగ కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. క్వింటాలుకు 5335 రూపాయలు ప్రభుత్వం, ధర చెల్లిస్తుందని నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు శనగలు తరలించాలని , దళారుల మాటలు నమ్మవద్దని డీసీసీబీ చైర్మన్ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో పోతంగల్ విండో అధ్యక్షులు శాంతేశ్వర్ పటేల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎజాస్‌ఖాన్, మండల రైతు కన్వీనర్ కొల్లూరు కిషోర్ బాబు, జడ్పీటీసీ శంకర్ పటేల్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ క్యాంప్

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్, బాల్కొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత క్యాంప్ (క్యాన్సర్ నిర్ధారిత వైద్య పరీక్షలు) ఈ నెల 21 నుంచి 25 వరకు చేపడుతున్నట్లు ముప్కాల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు మెడికల్ విక్రమ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 21న ముప్కాల్, 22న రెంజర్ల, 23న మెండోరా, 24న పోచంపాడ్, 25 బాల్కొండ లో క్యాన్సర్ క్యాంపులు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి హైదరాబాద్ వారి సౌజన్యంతో ఉచిత క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా లయన్స్ క్లబ్ చైర్మన్ జ్ఞానసాగర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ చాకు లింగం, పెండెం జీవన్, చిన్న వెంగయ్య నవీన్, జక్కుల రాము, శ్రీధర్, దినేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## 25న ముంబైకి కల్వకుంట్ల కవిత

- ఐడియాస్ ఆఫ్ ఇండియా సమ్మిట్‌లో పాల్గొననున్న కవిత

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఈనెల 25న ముంబైకి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వెళ్లనున్నట్లు ఇండియాస్ ఆఫ్ ఇండియా సమ్మిట్ 20 23 లో పాల్గొంటుందని ఆదివారం ప్రకటనలో తెలిపారు.ఓ సదస్సులో పాల్గొనడానికి ఈనెల 25వ తేదీన కల్వకుంట్ల కవిత ముంబైలో పర్యటించనున్నారు. ఒక ప్రముఖ ఛానల్ "ఐడియాస్ ఆఫ్ ఇండియా సమ్మిట్ 2023 పేరిట నిర్వహించనున్న సదస్సులో 2024 ఎన్నికలు - విపక్షాల వ్యూహం అనే అంశంపై జరిగే చర్చా వేదికలో ఆమె పాల్గొని తన అభిప్రాయాలను వ్యక్తం చేయనున్నారు.చర్చా వేదికలో కవితతో పాటు శివసేన ఎంపీ ప్రియాంక చతుర్వేది, ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ ఛడ్డ, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సుస్మితా దేవ్ పాల్గొంటారు. బీఆర్ఎస్ జాతీయ ఎజెండా, దేశాభివృద్ధిపై సీఎం కేసీఆర్ ఆలోచనలను ఈ వేదిక ద్వారా కవిత వివరించనున్నారు. దేశానికే ఆదర్శంగా నిలిచిన రైతుబంధు, దళితబంధు, రైతు బీమా వంటి పథకాల ప్రాముఖ్యత గురించి తెలియజేయనున్నారు. బీజేపీ అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను ఆమె ఎండగట్టనున్నారు.

## బదిలీపై వెళ్లిన ఏఎస్ఐకి సన్మానం



సన్మానించి స్వీట్ తినిపిస్తున్న ఎస్ఐ

నవతెలంగాణ-రెంజల్

రెంజల్‌లో పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన ఏఎస్ఐ లక్ష్మీనారాయణ బదిలీ కావడంతో ఎస్సై పండ్ల సాయన్న సిబ్బంది శాలువా కప్పి పూలమాలలతో ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై సాయన్న మాట్లాడుతూ... లక్ష్మీనారాయణ ఆయురారోగ్యాలతో ఉంటూ ప్రజలకు మరిన్ని సేవలను అందించాలని ఆయన కోరారు. ఆయన స్థానములో ఏఎస్ఐగా బాబురావు బాధ్యతలను చేపట్టారని తెలిపారు.

## అంతర్జాతీయ సదస్సుకు ఎంపిక

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఈనెల 27 నుండి మార్చి రెండు వరకు అసోంలోని బోడోలాండ్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించే "బోడోలాండ్ ఇంటర్నేషనల్ నాలెడ్జి ఫెస్టివల్"లో 'దేశీయ విజ్ఞాన వ్యవస్థ' ప్రధాన అంశంగా మరియు "సాంప్రదాయ జ్ఞాన వ్యవస్థ- ఆవిష్కరణలు, అభ్యాసం" ఉప అంశంగా "సూపర్ బ్రెయిన్ యోగా - ఉన్నతమైన మేధస్సుకు సమాజ క్షేమం కోసం తగిన యోగా' అనే అంశంపై తన పరిశోధన పత్రాన్ని సమర్పించి ప్రసంగించడానికి ఎంపికైందని రాష్ట్ర అవార్డు గ్రహీత, విశ్రాంత జిల్లా ఇంటర్ వృత్తి విద్యాధికారి అందె జీవన్ రావు తెలిపారు. గత సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా తెలంగాణా రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ సదస్సుకు అందె జీవన రావు ఎంపికై సైన్స్ ఎడ్యుకేషన్ ఫర్ డెవలపింగ్ ఇండియా'అనే ప్రధాన అంశంలో భాగంగా "సూపర్ బ్రెయిన్ యోగా (గుంజీలు తీయడం) ద్వారా మెరుగైన జ్ఞాపకశక్తి" అనే అంశంపై రాష్ట్రస్థాయి సదస్సులో తన పరిశోధన పత్రం సమర్పించి ప్రసంగించారు. తెలంగాణా రాష్ట్రంలో సూపర్ బ్రెయిన్ యోగ అంశంపై పాఠశాలలు, కళాశాలలలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించి, విద్యార్థులకు అవగాహన కల్పించి "గుంజీళ్ళ మాస్టరుగా" గుర్తింపు పొందారు.

## నేటి చలో హైదరాబాద్ జయప్రదం చేయండి

- సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

2022 అడవి సంరక్షణ నియమాలను రద్దు చేయాలని, పోడు భూములకు వెంటనే పట్టాలు కేసీఆర్ ప్రభుత్వం ఇవ్వాలని నేడు చేపడుతున్న చలో హైదరాబాద్ జయప్రదం చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నిజామాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి దాసు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆదివాసి ఉద్యమాల ఫలితంగా 1-70, గ్రామసభలు, పీసా యాక్ట్ లాంటివి వారి హక్కులకు రక్షణగా నిలబడ్డాయని ఆయన తెలిపారు. గ్రామసభలను రద్దు చేయడం ద్వారా అడివిలో భూమిని ఇతర ఖనిజ సంపదను గ్రామ సభకు సంబంధం లేకుండానే కలెక్టర్, ఎస్పీ, ఇతర ప్రజా ప్రతినిధులు కమిటీ ద్వారా నిర్ణయించడంతో ఆదివాసుల సంపదకి ప్రమాదం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అటవీ సంరక్షణ పేరుతో ఆదివాసులను గెంటివేసి అడవిని కూడా కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్ర చేస్తోందని తెలిపారు.

## ఉద్యమాలతో పాటు.. టాలెంట్ వెలికితీత గ్రేట్

- ఎస్ఎఫ్ఐ చొరవపై జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రతిమరాజ్
- 10 వ తరగతి టాలెంట్ టెస్ట్ ప్రశ్నా పత్రాలను విడుదల

నవతెలంగాణ-కంఠేశ్వర్

విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసే సంఘం ఎస్ఎఫ్ఐ అని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్ తెలిపారు. ఆదివారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతి టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రతిమరాజ్ మాట్లాడుతూ.. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా చొరవ చూపి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయమని కితాబిచ్చారు. అదేవిధంగా విద్యార్థులు మనోధైర్యం కోల్పోకుండా, బోర్డ్ ఎగ్జామ్స్ రాసే విద్యార్థుల భయాన్ని పోగొట్టే ఆలోచన చేయడం ఎస్ఎఫ్ఐ యొక్క క్రమశిక్షణకు నిలువుటద్దమని అన్నారు. కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి 10/10 సాధించాలనే పట్టుదలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోడ అనిల్ మాట్లాడుతూ.. దాదాపుగా ఐదు సెంటర్లలో ప్రతిభ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.




'పది' ట్యాలెంట్‌టెస్ట్ ప్రశ్నాపత్రాలను విడుదలచేసిన ప్రతిమారాజ్, ఎస్ఎఫ్ఐ నాయకులు

పోరాటాలే కాకుండా విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అని కొనియాడారు. జిల్లా కేంద్రంలో దాదాపుగా 5వేల మంది విద్యార్థులు టాలెంట్ టెస్ట్‌లో పాల్గొన్నారన్నారు. ఈ ప్రతిభ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాచకొండ విగ్నేష్, నగర అధ్యక్ష, కార్యదర్శులు విశాల్, మహేష్, జిల్లా కో- కన్వీనర్ దీపిక, యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు ప్రసాద్, శ్రీశైలం, జిల్లా నాయకులు శైలజ, శ్రీకాంత్, చిత్రు, రాజు, సందీప్, నాయకులు పాల్గొన్నారు.

## సిర్పూర్ రాజకోటను పర్యాటక కేంద్రంగా మారుస్తా

- ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్
- న్యాల్కలో డబుల్ ఇండ్లు పరిశీలన

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని న్యాల్కల్ గ్రామంలో నూతనంగా నిర్మాణం అవుతున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ ఆదివారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పనుల్లో నాణ్యత పాటించాలని, త్వరగా నిర్మాణాలు చేపట్టాలని, ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. న్యాల్కల్, సిర్పూర్ గ్రామాల్లో శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ధీరత్వానికి మారుపేరు.. నవతరానికి ఒక స్ఫూర్తి చత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. సిర్పూర్ గ్రామంలోని నవనాథ్ సిద్దులగుట్ట, పంచముఖి లింగేశ్వర ఆలయంలో లింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.32 లక్షల రూపాయలతో సిర్పూర్ రాజకోట పర్యాటక కేంద్రంగా రూపు దాల్చనుందని తెలిపారు. గ్రామంలో చరిత్ర కలిగిన రాజకోటను పరిశీలించారు. అనంతరం దేవాదాయ శాఖ ప్లానింగ్ డిపార్ట్మెంట్ లక్ష్మీనారాయణ, టిటిసిపి రాజేంద్రప్రసాద్, దేవాదాయ శాఖ అధికారులకు రాజకోట అభివృద్ధికి చేపట్టాల్సిన పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. తొందరగా పనులు పూర్తి చేయాలని, నాణ్యతలో రాజీపడద్దని ఆయన ఆదేశించారు. కోట మందిరంలో ఎత్తైన రాతి గోడలు, ప్రహరీల నిర్మాణం చూపర్లను ఆకట్టుకునే గదులు రాజకోట ప్రత్యేకతలని అన్నారు. ఇదొక టూరిస్ట్ స్పాట్‌గా తీర్చిదిద్దుతానని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ లతా కన్నీరామ్, మండల అధ్యక్షుడు మోచ్చ శ్రీనివాస్, రైతుసమన్వయ సమితి అధ్యక్షుడు శ్రీనివాసరావు, సర్పంచులు ముత్యంరెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మన్ ఉమాపతి రావు, నాల్కల్ సర్పంచ్ గంగా ప్రసాద్, మంచిప్ప సర్పంచ్ సిద్ధార్థ, గ్రామస్తులు పాల్గొన్నారు.



రాజకోటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు

### ఎమ్మెల్యేపై హత్యాయత్నం కుట్రలో

# సూత్రధారులను కఠినంగా శిక్షించాలి

- బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఆశన్న గారి జీవన్ రెడ్డి పై హత్యాయత్నానికి కుట్ర పన్నుతున్న పాత్రధారులు, సూత్రధారులు ఎవరైనా సరే పట్టుకొని శిక్షించాలని పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు పూజ నరేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో నాయకులు పండిత్ పవన్,, ప్రేమ్, కౌన్సిలర్లు ఆకుల రాము ఎస్ఆర్ సుజాత రమేష్, కాంగ్రెస్ శ్రీనివాస్, సుంకరి రంగన్న పోలా సుధాకర్, జి జి రామ్ తదితరులు పాల్గొన్నారు..

ఆలూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధిపై ఒక విజన్‌తో ముందుకు పోతున్న ఎమ్మెల్యే జీవన్ రెడ్డిపై హత్యాయత్నం చేయడం కోసం కుట్ర పన్నటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అక్షర క్రమంలో ముందున్న ఆర్మూర్ ను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు. అధిక నిధులు తీసుకొస్తు, ప్రజలకు అందుబాటులో ఉంటూ కార్యకర్తలకు అండగా ఉంటున్న ఎమ్మెల్యేను అంతమొందించే కుట్రచేస్తే జీవన్ అన్న సైన్యం చూస్తూ ఊరుకోదని అన్నారు, దమ్ముంటే ఎవరైనా సరే అభివృద్ధిలో పోటీ పడాలని, ప్రజాక్షేత్రంలో తేల్చుకోవాలని హితవు పలికారు. సీపీ, తెలంగాణ డీజీపీని కలిసి వినతి పత్రం సమర్పించనున్నట్టు తెలిపారు. సమావేశంలో ఎంపీపీ జడ్పిటిసి పస్కా నర్సయ్య, మెట్టు సంతోష్, బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఆలూరు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ కళ్లెం మోహన్ రెడ్డి, మాక్లూర్ వైస్ ఎంపీపీ సుక్కి, సుధాకర్, సర్పంచులు మోహన్, గడ్డం సరోజ గంగారెడ్డి, గంజి నర్సయ్య, సొడ లతమధు వర్మ, లీనా ప్రదీప్, సొసైటీ చైర్మన్ కళ్లెం భోజరెడ్డి, ఎంపీటీసీలు మర్కంటి మల్లేష్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు రజనీకాంత్, ముత్యం, మార్ల నర్సయ్య, ఎత్తిన భోజన్న, వెల్మ గంగారెడ్డి, మైలారం గంగారెడ్డి, కుంట భోజన్న, బాద్గుణ నర్సారెడ్డి పాల్గొన్నారు.



ఆలూర్ మండలకేంద్రంలో మాట్లాడుతున్న నాయకులు

అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
సోమవారం 20 ఫిబ్రవరి 2023


## ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



**నవతెలంగాణ-మద్నూర్**

మద్నూర్ మండల కేంద్రానికి కిలోమీటర్ దూరంలో గల సోమలింగాల ఆలయాన్ని జుక్కల్ ఎమ్మెల్యే హనుమంతు షిండే ఆదివారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేకు గ్రామస్తులు గోవింద్ సెట్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ద్వాదశిని పురస్కరించుకొని పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న గ్రామస్తులను అభినందించారు.

## కాంగ్రెస్‌లో పలువురి చేరికలు


కాంగ్రెల్‌లో చేరిన పలువురు

**నవతెలంగాణ-లింగంపేట్**

మండలంలోని జల్దిపల్లి, భవానీపేట్ గ్రామాల్లోని పలువురు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. హాథ్‌సే హాత్ జోడోలో భాగంగా ఆదివారం ఇరు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేశారు. కాంగ్రెస్ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరేందుకు పలువురు ఆసక్తి చూపుతున్నట్టు నాయకులు తెలిపారు. పార్టీకి పూర్వ వైభవం రానున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉప అధ్యక్షులు మదన్ మోహన్, పార్టీ మండల అధ్యక్షులు నల్లమడుగు షరీఫ్, గ్రామ రాజు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో రిక్వెస్ట్‌తో

## ఇంటివద్దకే పోస్టల్ సేవలు

- ప్రజలకు మరింత చేరువయ్యేందుకే

: పోస్టల్ ఇన్‌స్పెక్టర్ శ్రవణ్ కుమార్

**నవతెలంగాణ-నిజాంసాగర్**


మాట్లాడుతున్న శ్రావణ్

ఇప్పటికే వివిధ స్కీములతో ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్న పోస్టల్ శాఖ సేవలు మరింత మెరుగుపరిచేందుకు నడుం బిగించింది. పోస్టల్ ఖాతాలను పోస్ట్ ఆఫీస్‌కు రాకుండానే వారి ఇంటి వద్దనే పోస్టల్ ఖాతాను తెరుచుకునే వెసులుబాటు కల్పించిందని పోస్టల్ ఇన్స్పెక్టర్ శ్రావణ్ కుమార్ తెలిపారు. ఆదివారమిక్కడ మాట్లాడుతూ పోస్ట్ ఇన్ఫో యాప్ డౌన్‌లోడ్ చేసుకుని చిరునామా పేరు రిజిస్టర్ నమోదు చేసుకొని సర్వీస్ రిక్వెస్ట్ రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. సర్వీస్ రిక్వెస్ట్ వచ్చిన వెంటనే పోస్ట్ మెన్ మీ ఇంటి వద్దకే వచ్చి అప్లికేషన్ ఫామ్ పూరించి అకౌంట్ ఓపెనింగ్ డబ్బులు సేకరించి పోస్ట్ ఆఫీసులో అందజేస్తారని పేర్కొన్నారు. పోస్ట్ ఆఫీస్ అకౌంట్ ఓపెన్ చేసిన ఖాతాను మీ పోస్ట్ మాన్ ఇంటి వద్దకే వచ్చి అందజేస్తారన్నారని తెలిపారు. ఈ సర్వీస్‌కి ఎలాంటి రుసుము ఉండదు అని పేర్కొన్నారు. పోస్ట్ ఆఫీస్ అకౌంట్ ఉన్నవారికి ఇంటర్నెట్ బ్యాంకింగ్ కింగ్ ఆన్‌లైన్ ఆర్‌డి, టైం డిపాజిట్, ఫిక్స్ డిపాజిట్, పబ్లిక్ ప్రావిడెంట్ వంటి ఖాతాలు ఓపెన్ చేసుకునే అవకాశం ఉందని వివరించారు. ఈ అవకాశాన్ని కామారెడ్డి సబ్ డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం


యాదవ సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు

**నవతెలంగాణ-భిక్కనూర్**

మండలంలోని తిప్పాపూర్ అటవీ ప్రాంతంలో వెలసిన మల్లికార్జున స్వామి ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి వారి కళ్యాణ మహోత్సవం నేత్రపర్వంగా కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఉత్సవ మూర్తులను డప్పు చప్పుల మధ్య, భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం అర్చకులు మంత్రోత్సవాల మధ్య కళ్యాణం మహోత్సవం కన్నుల పండుగగా కొనసాగింది. ఆలయ ఆవరణలో అగ్ని గుండాలు ఏర్పాటు చేశారు. మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి గ్రామం నుండే కాకుండా మండలం నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దాయరి సాయి రెడ్డి, సొసైటీ చైర్మన్ ఏనుగు వెంకట్ రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మంద నాగరాజు, సొసైటీ డైరెక్టర్ నర్సారెడ్డి, చంద్రం,అంజా గౌడ్, రమేష్ రెడ్డి,మల్లేష్ యాదవ్, సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాత భవనంలో.. కొత్త కోర్సులు




- సరిపడా గదులు లేక ఇక్కట్లు
- సౌత్‌క్యాంపస్‌ను వీడని సమస్యలు
- కొత్త కోర్సులు వచ్చినా సౌకర్యాలు కరువు
- అధ్యాపకులు లేక విద్యార్థుల ఇబ్బందులు
- బోధన, బోధనేతర సిబ్బంది కొరత

**నవతెలంగాణ-భిక్కనూర్**

'మేడిపండు చూడు మేలిమై ఉండు.. పొట్ట విప్పి చూడు పురుగులుండు' అన్నట్టు టీయూ సౌత్ క్యాంపస్ పరిస్థితి నెలకొంది. కొత్త కోర్సులు తీసుకొస్తున్నా.. అందుకు తగ్గ సౌకర్యాలు కల్పన మృగ్యమవుతోంది. కొత్త కోర్సులకు భవనాలు లేక, పూర్తి స్థాయి అధ్యాపకులు లేక కాంట్రాక్ట్, పార్ట్ టైం అధ్యాపకులతో నెట్టుకొస్తున్నారు. బోధన, బోధనేతన సిబ్బంది కొరతతో సౌత్ క్యాంపస్‌ను సమస్యలు చుట్టుముడుతున్నాయి.

భిక్కనూర్‌లోని టీటీఎస్ వద్ద ఉన్న తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్‌లో గతంలో పీజీ కాలేజీగా కొనసాగింది. 2006లో డిచ్‌పల్లిలో తెలంగాణ యూనివర్సిటీ ఏర్పాటు కావడంతో 2010లో భిక్కనూర్‌లోని పీజీ కాలేజీని టీయూ సౌత్ క్యాంపస్‌గా



మార్చి కొన్ని కోర్సులను ఇక్కడికి మార్చారు. ఇటీవల క్యాంపస్‌లో నూతన భవనాలను 2019 ఆగస్టు 31వ తేదీ నాడు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ తో కలిసి 15 కోట్ల రూపాయలతో నిర్మించిన నూతన భవనాలను ప్రారంభించారు. కెమిస్ట్రీ, ఫిజిక్స్, సోషల్ వర్క్, జియో ఇన్ఫర్మేటిక్ కోర్సులకు భవనాలు ఉన్న ప్రస్తుత సంవత్సరం ప్రారంభించిన జువాలజీ కోర్సుకు భవనం, ప్రయోగశాల లేని కారణంగా కెమిస్ట్రీ భవనంలోనే రెండు గదులను జువాలజీ కోర్సు కు ఉపయోగించుకుంటున్నారు. జువాలజీ కోర్సులో చేరిన విద్యార్థులకు ప్రయోగశాల ఇప్పటికీ ఏర్పాటు చేయకపోవడం గమనార్హం.

**బోధన, బోధనేతర సిబ్బంది కొరత..**

సౌత్ క్యాంపస్‌లో రెగ్యూలర్ అధ్యాపకులు 12 మంది, కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు 11 మంది, పార్ట్ టైం అధ్యాపకులు 10 మంది ఉన్నారు. యూజీసీ నిబంధనల ప్రకారం.. మరో 15 మంది అధ్యాపకులు అవసరం ఉంది. సెక్యూరిటీ సిబ్బంది 10 మంది ఉండాల్సి ఉండగా ఆరుగురు మాత్రమే ఉన్నారు. జూనియర్ అసిస్టెంట్లు ఆరుగురికి గాను ఒకరు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. స్కావెంజర్లు బాలుర, బాలికల హాస్టల్‌కు నలుగురు ఉండాల్సి ఉండగా.. ఒక్కరే విధులు నిర్వహిస్తున్నారు. క్యాంపస్‌కు అనుగుణంగా అధ్యాపకులు, బోధ నేతర సిబ్బంది లేని కారణంగా అటు విద్యార్థులు, ఇటు అధ్యాపకులు ఇబ్బందులు పడుతున్నారు.

ఎం.ఎ తెలుగు, ఎం.ఎ హిస్టరీ, ఎంఏ పొలిటికల్ సైన్స్ కోర్సులకు నూతన భవనాలు నిర్మించకపోవడంతో ఉన్న వాటిలోనే సర్దుబాటు చేశారు. విద్యార్థులకు కావలసిన లైబ్రరీ సక్రమంగా లేకపోవడంతో అవస్థలు పడుతున్నారు. గతంలో ఉన్న కోర్సులకు, కొత్తగా ప్రారంభించిన కోర్సులకు సరిపడా అధ్యాపకులు లేక కాంట్రాక్ట్ పద్ధతి, పార్ట్ టైం పద్ధతిన అధ్యాపకులను తీసుకొని బోధిస్తున్నారు. కోట్లు ఖర్చుపెట్టి భవనాలు, ప్రయోగశాలలను ఏర్పాటు చేసినా వాటికి రక్షణగా సెక్యూరిటీ గార్డులను నియమించడంలో విఫలమైనట్టు విద్యార్థి సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు.

**పనులు పెండింగ్**

క్యాంపస్‌లో మినీ ఆడిటోరియం ఏర్పాటు చేయాలని కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. ప్రహరీ నిర్మాణం, నూతన డిజిటల్ లైబ్రరీ సౌకర్యం ఏర్పాటు చేయాల్సి ఉంది. ఓపెన్ స్టేజ్ నిర్మాణం, పూర్తిస్థాయిలో ప్రయోగశాలలు, క్రీడా ప్రాంగణం, స్వాగత తోరణం వంటి సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవాల్సిన ఉంది. నూతన భవనాలను ప్రారంభించిన సమయంలోనే ప్రభుత్వ విప్ క్యాంపస్ సాగర తోరణాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన దానిని ఏర్పాటు చేసుకోవడానికి చొరవ తీసుకోవలసిన తెలంగాణ యూనివర్సిటీ అధికారులు మాత్రం ముందుకు రావడం లేదు. ఆర్ అండ్ బి సంప్రదించి క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన రహదారులకు అనుసంధానం చేయడానికి క్యాంపస్ అధికారులు చొరవ తీసుకుంటే స్వాగత తోరణం ఎప్పుడో పూర్తయ్యేది. ప్రభుత్వ విప్ నిర్మాణం చేపట్టడానికి ముందుకు వచ్చిన తెలంగాణ యూనివర్సిటీ అధికారులు మాత్రం చొరవ తీసుకోవడంలో విఫలమయ్యారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

### యూనివర్సిటీ హోదా ఇవ్వాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్**



సౌత్ క్యాంపస్‌లో తరగతులు జరుగుతున్నాయంటే.. జరుగుతున్నాయి అంతే. అనేక సమస్యలున్నాయి. సౌత్ క్యాంపస్‌కు పూర్తి స్థాయిలో యూనివర్సిటీ హోదా ఇవ్వాలి. అప్పుడు కామారెడ్డి జిల్లా విద్యార్థులకు మేలు జరుగుతుంది. ప్రస్తుతం చదుకుంటున్న విద్యార్థులకు ఈ - గ్రంథాలయం కట్టించి తగిన పుస్తకాలు ఇవ్వాలి. ఆహ్లాద కర వాతావరణం ఉన్నా. సాయంత్రం అయితే చీకటి మయం అవుతుంది. విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలి. పాత భవనాలు శిథిలాస్థితికి చేరాయి. వాటి స్థానంలో నూతన భవనాలు నిర్మించాలి. హాస్టల్ భవనాలు సరిపడా కట్టించాలి. ముఖ్యంగా కోర్సులకు తగ్గట్టు ప్రొఫెసర్‌లను కేటాయించాలి. మరిన్ని కోర్సులు పెంచాలి. సౌత్ క్యాంపస్ కూడా రూసా నిధులు కేటాయించాలి. మౌలిక వసతులు కల్పించాలి.

### మరింత అభివృద్ధి చేయాలి

**డాక్టరేట్స్ అసోసియేట్స్ ప్రతినిధి రాహుల్ నేత**



గతంలో కంటే ప్రస్తుతం సౌత్ క్యాంపస్ అభివృద్ధి చెందింది. మరింత అభివృద్ధి చెందాల్సి ఉంది. మరిన్ని కొత్త కోర్సులతో నూతన భవనాలను ఏర్పాటు చేయాలి. విద్యార్థుల సంఖ్య పెంచుకోవాల్సిన అవసరం ఉంది.

### మరిన్ని కోర్సులు తీసుకోస్తాం

**క్యాంపస్ ప్రిన్సిపాల్ లావణ్య**



గతంలో కంటే ప్రస్తుతం తెలంగాణ సౌత్ క్యాంపస్ అభివృద్ధి చెందింది. భవిష్యత్తులో యూనివర్సిటీ వీసీ రవీంద్ర గుప్త ఆధ్వర్యంలో మరిన్ని కోర్సులు, నూతన భవనాల నిర్మాణం చేపడుతాం. మా దృష్టికి వస్తున్న సమస్యలను వెన్వెంటనే వీసీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం.

## పోడు భూములకు పట్టాలిస్తాం

- స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

**నవతెలంగాణ-వర్ని**

గిరిజనులకు త్వరలో పోడు భూములకు సంబంధించిన పట్టాలు ఇస్తామని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని సైదుపూర్ గ్రామంలో గిరిజనుల ఆరాధ్య దైవమైన జగదాంబ, దేవి సేవాలాల్ మహారాజ మందిర ఏడవ వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జగదంబ దేవికి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ అందరికీ ఆదర్శమని ఆయన నడిచిన బాటలో అందరం నడవాలని పేర్కొన్నారు. అదే విధముగా పోడు భూముల్లో సాగు చేస్తున్న రైతులకు త్వరలో పట్టాలు కూడా అందజేస్తామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన


మాట్లాడుతున్న స్పీకర్

హామీ మేరకు పోడు రైతులకు రైతుబంధు, రైతు బీమా వర్తిస్తుందని తెలిపినారు. కార్యక్రమంలో జడ్పిటిసి హరిదాస్, ఎంపీపీ మేక శ్రీలక్ష్మి వీర్రాజు, ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూడు కవిత అంబర్ సింగ్, గ్రామ సర్పంచ్ రేణుక రవి, మండల అధ్యక్షులు గిరి, ఏం సి వైస్ చైర్మన్ గోపాల్, పలు గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబీకులకు పరామర్శ

**నవతెలంగాణ-మద్నూర్**


కుటుంబీకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మద్నూర్ మండల కేంద్రంలో గల తామ్మల్ పటేల్ గోవింద్ పటేల్ అనే గ్రామ పెద్దలు ఇటీవల మృతి చెందారు. ఆదివారం వారి కుటుం బాలను పరామర్శించి చారు. గోవింద్ పటేల్ మృతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట గ్రామ సర్పంచ్ సురేష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సంగమేశ్వర్, మండల ప్రచార కార్యదర్శి రచ్చ కుశాల్, రైతు సమన్వయ సమితి సభ్యులు పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# బహుజన చక్రవర్తి.. ఛత్రపతి శివాజీ


లింగంపేట్‌లో ఊరేగింపు, ప్రదర్శన

- ఘనంగా జయంతి వేడుకలు
- పలు చోట్ల విగ్రహావిష్కరణ.. ర్యాలీలు

**నవతెలంగాణ-విలేకరులబృందం**

మరఠా యోధుడు ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. బహుజన చక్రవర్తిగా పేరుగాంచిన శివాజీ.. కులమతాలకతీతంగా సుపరిపాలన అందించిన యోధుడని పలువురు పేర్కొన్నారు. ఆయన జయంతి పురస్కరించుకొని పలు చోట్ల చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మరికొన్ని చోట్ల విగ్రహాలు ఆవిష్కరించి ర్యాలీలు చేపట్టారు.

**పిట్లం** : మండల కేంద్రంతో పాటు , మద్దెల చెరువు , చిన్న కొడప్‌గల్, ధర్మారం, గ్రామాలలో బహుజన చక్రవర్తి చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ వద్ద గల శివాజీ విగ్రహం నుండి ప్రధాన వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. చిన్న కొడప్ గల్ గ్రామంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పండిత్ రావు, యువజన సభ్యులు బొడ్ల రాజు , అశోక్ రాజ్ , శివకుమార్ , పాండు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

**పెద్దకొడప్‌గల్** : మండల కేంద్రం పాటు అంజని కాస్లాబాద్ ఆయా గ్రామాల్లో శివాజీ జయంతి ఘనంగా నిర్వహించారు. బైక్‌ర్యాలీ, శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాపరెడ్డి సర్పంచ్ తిరుమల్ రెడ్డి సర్పంచ్ పండర్నాథ్ పటేల్ సొసైటీ చైర్మన్ హనుమంత్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గంగారం, సాయగౌడ్, లక్ష్మాగౌడ్, రంజిత్, హనుమంత్ రెడ్డి, బీఆర్ఎస్ యూత్ మండల ప్రెసిడెంట్ చిప్పరమేష్, కృష్ణగౌడ్, రమేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

**లింగంపేట్** : చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం లింగంపేట్ మండల కేంద్రంలో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. రామాలయం నుండి మొదలుకొని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శుభ యాత్ర కొనసాగింది. ఆటపాటలతో సందడి చేశారు. మండల కేంద్రంలోని పార్టీలకతీతంగా పలువురు యువకులు ఆసక్తితో శోభాయాత్రలో పాల్గొన్నారు. ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మదన్ మోహన్ రావు, వైఎస్ఆర్పిపి ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ జమున రాథోడ్ డాక్టర్ వెంకట్, బీజేపీ ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి బాణాల లక్ష్మారెడ్డి ప్రముఖులు శోభయాత్రలో పాల్గొన్నారు.

**గాంధారి** : గాంధారి మండల కేంద్రంతో పాటు మండలంలోని మాధవపల్లి, సీతాయిపల్లి, బొప్పాజువాడి, మతు సంగెం, జువ్వడి, పోతంగల్ మేడిపల్లి, తదితర గ్రామాల్లో ఛత్రపతిశివాజీ జయంతి వేడుకలు నిర్వహించారు. పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించారు. మాధవపల్లి గ్రామంలో గ్రామ యువకులు శివాజీ జయంతి పురస్కరించుకుని గ్రామంలో రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేసి యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తానాజీరావు, గాంధారి సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చెర్మెన్ సత్యం, బొప్పా జువాడి సర్పంచ్ శివాజీ రావు, మాధవపల్లి సర్పంచ్ లక్ష్మీ మహిపాల్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూర్పు రాజు, బీజేపీ మండల అధ్యక్షుడు చీమల్ వార్ సాయి బాబా, నాయకులు యువకులు పాల్గొన్నారు.

**మద్నూర్** : డోంగ్లి మండలంలోని పెద్దటాక్లీ గ్రామంలో శివాజీ మహరాజ్ జయంతి వేడుకలను ఆ గ్రామ సర్పంచ్ రాజాబాయి విలాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ శివాజీ మహరాజ్ అందించిన సేవలను స్మరించు కుంటూ ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలు పటేల్, సామాజిక కార్యకర్త సాయలు గొండ, పోలీస్ పాటిల్, మాధవరావు, మాజీ ఎంపీటీసీ అహ్మద్ హుస్సేన్, గాలేగావే మారుతి పాటిల్, సోను పాటిల్, గ్రామ వార్డ్ మెంబెర్ దిలీప్ కుమార్, వివో ఏ మాధవ్ సొంనకాంబ్లే, గైక్వాడ్ నాగరాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

**నిజాంసాగర్** : మండల కేంద్రంలో ఆదివారం ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు కొరకు బిఆర్ఎస్ నాయకులు దుర్గారెడ్డి భూమి పూజ చేశారు. ఛత్రపతి శివాజీ జయంతి పురస్కరించుకొని విగ్రహ ప్రతిష్ఠాపన చేసేందుకు అంగడి బజార్లో స్థలాన్ని కేటాయించినట్లు యూత్ అధ్యక్షుడు లక్ష్మణ్ దాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి రీన సందీప్ కుమార్, మనకోసం మనం అధ్యక్షుడు కిషోర్ కుమార్, రాం మోహన్,నరేష్, కాశీనాథ్, రాము, మధుమోహన, తదితరులు పాల్గొన్నారు.

**భిక్కనూర్** :మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో హిందుస్థాన్ యూత్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. నూతనంగా ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహానికి ఎంపీటీసీ సభ్యులు మద్ది చంద్రకాంత్ రెడ్డి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో హిందుస్థాన్ యూత్ క్లబ్ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అదే విధంగా భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో పట్టణంలో శివాజీ చిత్రపటంతో ఊరేగింపు నిర్వహించారు.

**సదాశివనగర్** : మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఉత్నూర్, వజ్జేపల్లి, తుక్కోజివాడి, భూంపల్లి, లింగంపల్లి, గ్రామాల్లో చత్రపతి శివాజీ చిత్ర పటానికి నివాళిఅర్పించారు. డీజే పాటలతో గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. వజ్జేపల్లి గ్రామంలో సర్పంచ్‌ను ఆర్య క్షత్రియ సంఘం అధ్వర్యంలో శాలువతో సన్మానించారు.

**ఎల్లారెడ్డి** : ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఆదివారం భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శివాజీ జయంతి సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

### దాతలకు ఘన సన్మానం

**డిచ్‌పల్లి** : డిచ్ పల్లి మండలంలోని సుద్దపల్లి గ్రామంలో ఆదివారం సర్పంచ్ పానుగంటి రూపా సతీష్ రెడ్డి అధ్వర్యంలో శివాజీ విగ్రహ దాతలను ఘనంగా సన్మానించి, శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సుద్దపల్లి ప్రాజెక్టు రామడుగు వెళ్లే రోడ్డు పక్కన శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేశామని, ఇందుకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సంతోషం, ఉప సర్పంచ్ గంగారం, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామ యువకులు,డిచ్ పల్లి మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్, గ్రామ యువకులు, శివాజీ సంఘ సభ్యులు పలువురు పాల్గొన్నారు.


పెద్దకొడప్‌గల్ మండల కేంద్రంలో..


గాంధారి మండల కేంద్రంలో..


నిజాంసాగర్ మండల కేంద్రంలో విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ


సదాశివనగర్‌లో...


డిచ్‌పల్లి మండలం సుద్దపల్లిలో దాతలకు సన్మానం

## సత్య నారాయణ సింగ్ శత జయంతి సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

విప్లవ కమ్యూనిస్టు పార్టీ యోధులు "సత్య నారాయణ సింగ్" శత జయంతి సభ ను విజయవంతం చేయండి అని సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అన్నారు. నిజామాబాద్ నగరంలో కోటగల్లి లో గల ఎన్.ఆర్ భవన్‌లో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 20న హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి దాసు, జిల్లా నాయకులు వేల్పూర్ భూమయ్య, ప్రజాసంఘాల నాయకులు జెల్లా మురళి, నీలం సాయిబాబా, సాయి రెడ్డి, వనమాల సత్యం తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ విగ్రహంతో చిన్నారి



నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలో నివసించే వాసను గోదావరి, జనార్దన్‌ల కూతురు స్మరాశిని శివాజీ విగ్రహాన్ని ఒడిలో పెట్టుకుని, మరో చేత్తో కత్తి పట్టుకొని కూర్చున్న ఫొటో ఆదివారం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పట్టణంలోని విజయ్ హైస్కూల్‌లో ఆరవ తరగతి చదువుతున్న స్మరాశిని జిల్లా, రాష్ట్ర స్థాయిలోనే పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చి ప్రముఖుల మన్ననలు పొందింది. తాజా ఫొటో వైరల్‌గా మారింది.

# శివాజీ జయంతి వేడుకలు

- విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు
- శివాజీ చిత్రపటంతో ఊరేగింపులు, ర్యాలీలు

నవతెలంగాణ- విలేకరులు

**డిచ్‌పల్లి:** బహుజన చక్రవర్తి చత్రపతి శివాజీ అని, మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించి మనువాదుల కుట్రలకు బలైపోయిన బహుజన చక్రవర్తి అని పేర్కొన్నారు. తెలంగాణ యూనివర్సిటీ పీడీఎస్‌యూ, ఎఎస్‌ఎ, ఎస్ఎస్‌యూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా బాలికల హాస్టల్ వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్ శూద్రుడు అయినందున బ్రహ్మణులు ఆయనకు పట్టాభిషేకం చేయమన్నారని, రాజు అయ్యే అర్హత కేవలం క్షత్రియులకే ఉందంటు అవమా నించారని తెలిపారు. శివాజీ మహారాజ్ కుల మతాలకు అతీతంగా చక్కటి పాలనను అందించాడని తెలిపారు. ఆయన పోరాటం రాజ్య విస్తరణకు తప్ప హిందూ మత విస్తరణకు కాదని, అష్ట ప్రధానులలో ముస్లింలకు ఉన్నత హెూదాలు కల్పించి సెక్యులర్ భావజాలాన్ని కనబరిచారని అన్నారు. మతం పేరుతో రాజకీయ లబ్ది కోసం శివాజీ చరిత్రను వక్రీకరించి అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని తెలిపారు. శివాజీ ఆశయాల కోసం సమ సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో టీయూ పిడిఎస్‌యూ అధ్యక్ష, కార్యదర్శులు సంతోష్, జయంతి, ఎఎస్ఎ నిఖిల్, వెంకటరమణ, ఎస్ఎస్‌యూ సాయిబాబు, సాత్విక విద్యార్థులు నరేష్, అమూల్య, అక్షయ్, శేషు, అస్విత్, తదితరులు పాల్గొన్నారు.

**ఎడపల్లి :** మండలంలోని మంగల్‌పహాడ్, జానకంపేట, ఎడపల్లి, తదితర గ్రామాలలో చత్రపతి శివాజీ మహారాజ్ 388వ జయంతిని గ్రామ పెద్దలు, యువకులు, చత్రపతి యువసేన సంఘ సభ్యులు నిర్వహించారు. మంగల్ పాడ్‌లో చత్రపతి శివాజీ యువజన సంఘం సభ్యులు చత్రపతి విగ్రహంతో ఊరేగించారు. ఎడపల్లి, జానకంపేట, తదితర గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, యువకులు శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గడ్డం గంగాధర్, పల్లె సాయిలు, సిరి మహేష్, పుల్ల మహేష్, రంగడి రాజు, గడ్డం సాయికుమార్, కురుమే రవి, సిరిగిరి మనోజ్, గిరి ప్రసాద్, అచ్యుత్, మధు, రమేష్, పవన్ కుమార్, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

**మోపాల్:** మండలంలోని సింగంపల్లి గ్రామంలో ముఖ్యఅతిథి స్వామి విశాఖ తీర్థ రామకృష్ణ తపోవనం చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ చేశారు. ఆయన మాట్లాడుతూ.. శివాజీ జీవిత చరిత్ర శివాజీ చేసిన దండయాత్ర గురించి వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కోలాగంగాధర్, ఎంపీటీసీ రమేష్, శివాజీ యూత్ యువకులు శ్రీకాంత్ రెడ్డి, సురేష్, నవీన్, సతీష్, చంద్రశేఖర్ గౌడ్, వీడీసీచైర్మన్ మల్లారెడ్డి పాల్గొన్నారు.

**సిరికొండ:** మండలంలోని రావుట్ల, న్యావనంది, పెద్దవాల్గోట్, తాళ్లరామడుగు గ్రామాలలో ఆదివారం ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాటిపల్లి గ్రామంలో సర్పంచ్ తిరుపతి ఆధ్వర్యంలో శివాజీ మహరాజ్ చిత్ర పటానికి పూలమాలలువేసి నివాళ్లు అర్పించారు. ఏబీవీఎస్ఎస్ సిరికొండ మండల యూవజన అధ్యక్షులు రాజేందర్ నాయక్, గ్రామ యువకులు రామ్, తిరుపతి,రంజిత్ రెడ్డి, యువకులు తదితరులు పాల్గొన్నారు.

**నవీపేట్:** మండలంలోని జన్నేపల్లిలో చత్రపతి శివాజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ మొఘల్ రాజులను ఓడించి మరాఠ సామ్రాజ్య స్థాపన చేసిన మహావీరుడని కొనియాడారు. సంజీవరావు, వీరేందర్, రమణారావు, యువకులు పాల్గొన్నారు.

**బోధన్:** బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో సర్పంచ్ నానాపటేల్, డీసీసీబీ డైరెక్టర్ శరత్, జనని యూత్ సభ్యులు ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

బోధన్ పట్టణంలో హనుమాన్ ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో హనుమాన్ ఆలయం నుంచి అంబేద్కర్ చౌరస్తాలో గల శివాజీ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం శివాజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో శివసేన జిల్లా అధ్యక్షులు గోపికిషన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సాలూర మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గ్రామ పెద్దలు ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఛత్రపతి పరిపాలన, ఆయన వీరత్వం గురించి వివరించారు. యువత శివాజీని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మెన్ షకీల్, గ్రామ పెద్దలు బుద్దె రాజేశ్వర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నర్సయ్య, ఇల్తెపు గంగారాం, కేజీ గంగారాం, వెంకట్ పటేల్, భోక్రే అశోక్ పాల్గొన్నారు.

**కంఠేశ్వర్:** ధైర్యానికి ప్రతిరూపం కోట్లాది దేశభక్తులకు స్ఫూర్తి ప్రదాత చత్రపతి శివాజీ మహారాజ్ అని వైయస్సార్ తెలంగాణ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బుస్సాపూర్ శంకర్ అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా నిజామాబాద్ నగరంలోని రైల్వే స్టేషన్ ఎదురుగాగల శివాజీ మహరాజ్ విగ్రహానికి పూలమాలలు వేశారు. శివాజీ లౌకిక పాలకుడని, అందుకే భావి భారత పౌరులందరికీ ఆదర్శ ప్రాయుడని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఎస్టి విభాగం అధ్యక్షులు మోహన్ నాయక్ , జిల్లా మహిళ విభాగం అధ్యక్షురాలు కె. మౌనిక , యువజన విభాగం జిల్లా అధ్యక్షులు అంకార్ గణేష్, నగర పార్టీ అధ్యక్షులు కస్తూరి ప్రవీణ్, నగర పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్, నగర యువజన విభాగం అధ్యక్షులు సంతోష్, నగర బీసీ విభాగం అధ్యక్షులు రవి కుమార్, పార్టీ సీనియర్ నాయకులు పాండు, దినేష్, స్వప్న, వినోద్ పాల్గొన్నారు.

**మోపాల్:** మండల కేంద్రంలోని నిజాంసాగర్ కెనాల్‌కట్ట వద్దగల ప్రదేశంలో చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. మండల యువకులందరూ కలిసి గ్రామ ప్రజల సహకారంతో విగ్రహ ఏర్పాటుకు సిద్ధమయ్యారు. ఉప సర్పంచ్ రవి మాట్లాడుతూ శివాజీ గొప్పతనాన్ని శివాజీ విరోచిత స్ఫూర్తిని అందరూ ఆదర్శంగా తీసుకుని అన్ని రంగాల్లో ముందుండాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రవికుమార్ ఎంపీటీసీ ముత్తన్న ఉపసర్పంచ్ రవి, గ్రామ యువత వంశీ తదితరులు పాల్గొన్నారు. చత్రపతి విగ్రహ ప్రతిష్టాపనకు భూమిపూజ

**బోధన్:** మండలంలోని అమ్దాపూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా గ్రామంలో శివాజీ విగ్రహ ప్రతిష్టాపనకు గ్రామ పెద్దలు భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో సిర్ప సుదర్శన్, గాదె సురేందర్, రత్నాకర్, సాయిలు, గణేష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లి: ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు

**ఎడపల్లి:** బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఏఐయుడబ్ల్యుసి, కేకేసి, నేషనల్ కోఆర్డినేటర్, తెలంగాణ ప్రదేశ్, కేకే ఇన్చార్జి కెప్టెన్ కరుణాకర్ రెడ్డి మహారాష్ట్రలోని శాం.బాజీ నగర్ లోని ఔరంగాబాద్ లో గల శ్రీ చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్ర పోరాటంలో చత్రపతి శివాజీ పోరాటం ఆయన చేసిన కృషి చాలా గొప్పదని ఆయన గుర్తు చేశారు.

**రెంజల్:** శివాజీ గొప్ప యోధుడని మండల ఉపాధ్యక్షులు యోగేష్ అన్నారు. రెంజల్, నీలా, వీరన్న గుట్ట, తాడ్‌బిలోలి, కళ్యాపూర్, దూపల్లి, బాగేపల్లి గ్రామాల్లో యువత శివాజీ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. శివాజీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భాగేపల్లి సర్పంచ్ పాముల సాయిలు, శివకుమార్, నరేష్, యువత పాల్గొన్నారు.

**నిజామాబాద్‌రూరల్:** బోర్గం చౌరస్తాలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జిల్లా యువ నాయకులు, ధర్పల్లి జడ్పిటిసీ బాజిరెడ్డి జగన్ ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ విగ్రహానికి కొబ్బరికాయ కొట్టి జెండా ఎగరవేశారు. ఈసందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఊరేగిస్తూ బైక్‌ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల మార్క్‌ఫెడ్ చైర్మన్ సాంబార్ మోహన్ , నిజామాబాద్ జడ్పిటిసి సుమలత గోపాల్ రెడ్డి, ఎంపీపీ అనూష ప్రేమ నాయక్, పార్టీ మండల అధ్యక్షులు మీసాల మధుకర్, వైస్ ఎంపీపీ అన్నంసాయిలు, గుండారం ఎంపిటిసి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు

**మాక్లూర్:** మండలంలోని గ్రామాల్లో చత్రపతి శివాజీ మహరాజ్ జయంతిని యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. శివాజీ మహరాజ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఆయన అడుగుజాడల్లో యువత నడవాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

**వర్ని. (రుద్రూర్):** మండలంలోని సులేమాన్‌నగర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఖాదర్ శివాజీ మహరాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. సోదర భావాలతో మెలిగితే అంతా క్షేమంగా ఉంటామని, ప్రతి పండుగను సామరస్యంగా జరుపుకోవడమే గ్రామానికి పెట్టిన పేరుగా కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామప్రజలు పాల్గొన్నారు.

**ముప్కాల్:** మండలకేంద్రంలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ముఖ్యఅతిథిగా ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రతీ యువకుడు శివాజీని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆంకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువజన సంఘాల సభ్యులు, సునీల్ యువసేన నాయకులు పాల్గొన్నారు.



ధర్పల్లి మండలంలో..

**ధర్పల్లి :** మండలకేంద్రంలో శివాజీ మహారాజ్ విగ్రహానికి ఎంపీపీ నల్ల సారిక హన్మంత్ రెడ్డి.గ్రామ సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాల్ రాజ్ అధ్వర్యంలో పార్టి నాయకులు శివాజీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్, బీజేపీ మండల అధ్యక్షుడు లోలం గంగారెడ్డి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో లొక్కిడి రాములు, బీన్ రెడ్డి, దారవత్ గోపాల్, కర్క గంగారెడ్డి, చిలుక మహేష్, గంగదాస్, మహిపాల్, బొక్కల బాలయ్య వైజీయర్, హజారే అనిల్, అరుగుల పెద్ద బాలయ్య కుమ్మరి గంగరాజ్యం, తదితరులు పాల్గొన్నారు.

**కమ్మర్‌పల్లి:** మండలంలోని బషీరాబాద్ గ్రామంలో సర్పంచ్ సక్కరం అశోక్, ఎంపీటీసీ తోట జ్యోతి, పటేల్ యూత్ అధ్యక్షులు ఆకుల హరికృష్ణ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలోని విధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ విక్రమ్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ముఖేష్, తోట అప్పయ్య నెల్ల రమేష్, సక్కారం నారాయణ, తుకారాం, బందెల రాజు, ఆర్.అశోక్ పటేల్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

**కంఠేశ్వర్:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాగారంలోగల శివాజీ విగ్రహానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్యనారాయణ ఆదివారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీజేపీ సీనియర్ నాయకులు అట్లూరి శ్రీనివాస్ నాగొల్ల లక్ష్మీనారాయణ గట్టు గంగాధర్ పుట్ట వీరేందర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



వర్ని మండలంలో..



కంఠేశ్వర్ : పూలమాలవేస్తున్న ధన్‌పాల్



సిరికొండమండలంలో..



నవీపేట్ మండలంలో..

## మహా శివరాత్రి సందర్భంగ రథోత్సవం

నవతెలంగాణ-బోధన్

మహా శివరాత్రి పండగను పురస్కరించుకుని ఆదివారం బోధన్ పట్టణంలోని ఏకచక్రేశ్వర శివాలయంలోని రథోత్సవాన్ని బోధన్ ఆర్డీఓ రాజేశ్వర్, మున్సిపల్ చైర్మెన్ తూము పద్మావతి, ఏసీపీ కిరణ్ కుమార్ పూజలు నిర్వహించి ప్రారంభించారు. పట్టణ ప్రధాన వీధుల గుండా రథోత్సవం ఊరేగించారు. పండగ సందర్భంగా రెండు రోజులుగా జాతర కొనసాగింది. కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మెన్ బీర్కూర్ బుజ్జి, హనుమాన్ ఆలయ చైర్మెన్ అశోక్ రెడ్డి, పట్టణ ప్రముఖులు శరత్ రెడ్డి, ధర్మకర్తలు పాల్గొన్నారు.

## ఎస్‌డీఎఫ్ ప్రొసీడింగ్ పత్రాలు అందజేత



ప్రొసీడింగ్‌పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

పలు సంఘాల కమ్యూనిటీ హాళ్లకు ఎస్‌డీఎఫ్ ప్రొసీడింగ్ పత్రాలను రాష్ట్ర ఆర్టీసీ కార్పొరేషన్ నిజామాబాద్ గ్రామీణ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ ఆదివారం అందజేశారు. నిజామాబాద్‌నగరంలోని తన నివాసంలో జక్రాన్ పల్లి మండలం చింతలూరు గ్రామా వడ్డెర సంఘం కమ్యూనిటీ హాల్‌కు 5 లక్షల రూపాయలు, నిజామాబాద్ రూరల్ మండలం గుండారం గ్రామా మాల సంఘానికి కమ్యూనిటీ హాల్‌కోసం 5 లక్షల రూపాయలు, గుండారం గ్రామ రజక సంఘానికి కమ్యూనిటీ హాల్ కు 5 లక్షల రూపాయలు, గుపన్ పల్లి గ్రామా రజక సంఘానికి కమ్యూనిటీ హాల్ గురించి ?5 లక్షల రూపాయలు. మంజూరైన ఎస్‌డీఎఫ్ ప్రొసిడింగ్ పత్రాలను వివిధ గ్రామాల సర్పంచులకు, కులాల సంఘ సభ్యులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గుండారం జడ్పిటిసి సుమలత గోపాల్ రెడ్డి, గోపనపల్లి కార్పొరేటర్ శ్రీనివాసరెడ్డి, గుండారం ఎంపీటీసీ అంకం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయాల్లో అన్నదానాలు



ఆర్మూర్‌లో అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని నవనాథ సిద్దుల గుట్టపై మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి ముజిగే మల్లన్న గుడి దగ్గర, పెర్కిట్ శివ పంచాయతన, చేపూర్ రాజరాజేశ్వర శివాలయాల్లో ఆదివారం అన్నదాన కార్యక్రమాలు చేశారు. నవనాథ సిద్దుల గుట్టపై స్థానిక ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాజేశ్వర్ రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని వడ్డించారు. మామిడిపల్లిలో జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్లు కొనపత్రి కవిత కాశీరాం, రవి గౌడ్, పెర్కిట్ ఆలయాల్లో బిజెపి నియోజకవర్గ నాయకులు పొద్దుటూరు వినయ్ రెడ్డి, పాలెపు రాజు తదితరులు పాల్గొన్నారు. చేపూర్ గ్రామ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం అనంతరం గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు గ్రామ సర్పంచ్ ఇందూర్ సాయన్న, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సన్మానించారు.

**మాక్లూర్:** మండల కేంద్రంలోని బ్రహ్మంగారి ఆలయం వద్దమహాశివరాత్రి సందర్భంగా రెండు రోజుల జాతరను గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో మాక్లూర్ గ్రామ చుట్టుపక్కల గల సింగంపల్లి, దుర్గానగర్, కృష్ణ నగర్, మాదాపూర్ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బి. అశోక్ కుమార్, ఎంపీటీసీ వెంకటేశ్వర్ రావు, గ్రామకమిటి అధ్యక్షులు ప్రసాద్ గౌడ్, సభ్యులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

**రెంజల్:** మండలంలోని శివాలయాల్లో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఉపవాస దీక్షలో ఉన్న భక్తులు ఆలయాల్లో శివరాత్రి ఉపవాసాన్ని విరమించారు. మండల కేంద్రంతోపాటు సాటాపూర్, కూనేపల్లి, తాడు బిలోలి, నీలా, కందకుర్తి గోదావరి త్రివేణి సంగమం రాతి శివాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు.

**డిచ్‌పల్లి:** ఇందల్ వాయి గ్రామంలోని అటవీ ప్రాంతంలో వెలసిన లింగం వద్ద ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా కువైట్ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేస్తారనిఎంపిటిసి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మారంపల్లి సుధాకర్ తెలిపారు. ఇక్కడ చుట్టుపక్కల ఉన్న తాండలు, డిచ్‌పల్లి, ఇందల్వాయి గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాశం కుమార్, డీసీసీబీ డైరెక్టర్ కోరట్ పల్లి ఆనంద్, సంఘం సభ్యులు రఘుపతి రెడ్డి, బేతాళ సాయిలు, మైస శ్రీనివాస్, తోపాటు సంఘ సభ్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



డిచ్‌పల్లి మండలంలో



మాక్లూర్‌మండలంలో..

## బీఆర్ఎస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

- షర్మిలకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే పాదయాత్రను అడ్డుకుంటున్నారు
- వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఆరోపణ

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రజల్లో వైఎస్సార్ తెలంగాణ పార్టీ వ్యవస్థాపకురాలు షర్మిలకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ పార్టీ అడ్డుకుంటుందని, ఎక్కడపడితే అక్కడ అరెస్టులు చేస్తున్నారని వైయస్సార్ తెలంగాణ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బుస్సాపూర్ శంకర్ తెలిపారు. ఆదివారం నిజామాబాద్ నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో బీఆర్ఎస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ తెలంగాణ వైఎస్ఆర్‌సీపి పార్టీ అధ్యక్షులు బుస్సాపూర్ శంకర్ మాట్లాడుతూ.. ప్రశాంతంగా జరుగుతున్న ప్రజా ప్రస్థానం పాదయాత్రను అధికార పార్టీ నేతలు అడ్డుకోవాలని చూసి యుద్ధ వాతావరణంగా మార్చారన్నారు .

ఇప్పుడు షర్మిలమ్మను అరెస్ట్ చేయడం అంటే బీఆర్ఎస్ పార్టీ షర్మిలను చూసి భయపడుతుందన్నారు. బీఆర్ ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయ శక్తిగా వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఎస్ టి విభాగం అధ్యక్షులు మోహన్ నాయక్ , జిల్లా మహిళ విభాగం అధ్యక్షురాలు కె. మౌనిక, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు అంకార్ గణేష్ , నగర పార్టీ అధ్యక్షులు కస్తూరి ప్రవీణ్, నగర పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్, నగర యువజన విభాగం అధ్యక్షులు సంతోష్, నగర బీసీ విభాగం అధ్యక్షులు రవి కుమార్, పార్టీ సీనియర్ నాయకులు పాండు, దినేష్, స్వప్న , వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన పోచారం

నవతెలంగాణ-కోటగిరి

పోతంగల్ మండలంలోని కారేగాం మహదేవ టెంపుల్ 9వ వార్షికోత్సవం సందర్భంగా సప్త చివరి రోజు స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... దైవ ప్రార్థనలో మానసిక ప్రశాంతత కలుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పోచారం సురేందర్ రెడ్డి, జెడ్పిటిసి శంకర పటేల్, ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

## కాస్మొటిక్ చార్జీలు రూ.67 లక్షలు రాలే

- ఐఎఫ్‌టీయూ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలు అందక అవస్థ పడుతున్నారని నిజామాబాద్ జిల్లాలోని 25 కేజీబీవీ విద్యార్థుల కాస్మొటిక్ చార్జీలు 67 లక్షల రూపాయలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భూమన్న, దాసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిజామాబాద్ నగరంలోని ఎన్ఆర్ భవన్లో ఆదివారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేజీబీవీ ఒక్కొక్క విద్యార్థికి నెలకు వంద రూపాయలు చొప్పున 5652 మంది విద్యార్థులకు 67 లక్షల రూపాయలు కాస్మొటిక్ చార్జీలు రావాల్సి ఉందని తెలిపారు. మంత్రివర్యులు వేముల ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని కాస్మొటిక్ చార్జీలను విడుదలకు కృషి చేయాలని కోరారు. విద్యా రంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ధరలను పరిగణలోకి తీసుకొని విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు బి.సూర్య శివాజీ, శివకుమార్, జెల్లామురళి, ఖాజా మొయినుద్దీన్, జేపీ గంగాధర్, భారతి, ఇందూరు రాజయ్య, ఎల్లప్ప, టి.రాజు, సురేందర్, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు

## పల్లకి మోసిన ఎమ్మెల్సీ వీజీ గౌడ్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

పుట్టి పెరిగిన గ్రామంలో మహా శివరాత్రి సందర్భంగా ఎమ్మెల్సీ గంగాధర్ గౌడ్ కుటుంబ సమేతంగా పాల్గొని పల్లకి మోసారు. మండలంలోని రాంపూర్ డి గ్రామంలోని శివాలయం లో ఆదివారం ఎమ్మెల్సీ గంగాధర్ గౌడ్ కుటుంబ సమేతంగా పాల్గొన్ని పూజలు చేశారు. ఆయన వెంట సర్పంచ్ పాపాయి తిరుపతి, ఉప సర్పంచ్ యెంకనోల్ల రమేష్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ రాజ్ కుమార్, ఎమ్మెల్సీ కుమారుడు వాసు తోపాటు అలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## 19వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

- ఏఐఎఫ్‌బీ జిల్లా ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి రాజుగౌడ్
- మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ 19వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐఎఫ్‌బీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజుగౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక జిల్లా కార్యాలయంలో జాతీయ మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 23 నుండి 26 వరకు హైదరాబాద్ నగరంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ 19వ జాతీయ మహాసభలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాల నుంచి దాదాపు 500 మంది ప్రతినిధులు హాజరవుతారని, 25 దేశాల నుండి సౌహార్ద ప్రతినిధులు హాజరవనున్నారని ఆయన పేర్కొన్నారు. జాతీయ మహాసభలు మొదటిసారిగా హైదరాబాద్‌లో జరుగుతున్నాయని, అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. భారతదేశంలో నూతన రాజకీయ వ్యవస్థను నెలకొల్పడానికి జాతీయ మహాసభలు వేదిక కానున్నాయని ఆయన తెలిపారు. నేతాజీ మార్గంలో భారత దేశ పునర్ నిర్మాణం కోసం మత, ప్రాంతీయ భేదాలు లేకుండా సమ సమాజ స్థాపన ధ్యేయంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ దిన దినాభివృద్ధి జరుగుతుందని ఆయన తెలిపారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో పోటీలో ఉంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి. శివకుమార్, నాయకులు ఆంకర్ ఆనంద్, నగేష్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.